


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 26 మే 2025 పేజీలు 8


# ఇంకెంత మంది చావాలి?



- పులిగడ్డ టోల్ ప్లాజా - వారధి మధ్య రోడ్డుకి ఇరువైపులా మళ్ళీ వెలసిన పండ్ల దుకాణాలు
- తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోరా?

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ వద్ద 216 జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకో పోవడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. పులిగడ్డ టోల్ ప్లాజా నుంచి పులిగడ్డ – పెనుమూడి వారధి పై ఇరువైపులా పెట్టిన పళ్ళ దుకాణాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈప్రాంతంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. హైవేలో అతివేగంగా ప్రయాణించే భారీ వాహనాలు పులిగడ్డ పెనుమూడి వారధి ఫుట్ పాత్ ల పై అమ్ముతున్న పళ్ళ దుకాణాల కోసం స్లో చేసే చిన్న వాహనాలను గమనించే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. ప్రమాదం జరిగిన తర్వాత ఎవరిని నిందించినా పోయిన ప్రాణాలు తిరిగి రావు. ఈ ఏడాది మార్చి 31న తెనాలి నుండి మోపిదేవి ఆలయానికి వస్తున్న కారు లారీని ఢీ కొని నలుగురు దుర్మరణం చెందిన విషయం విదితమే. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం హైవే పక్కన ఉన్న పళ్ళ దుకాణాలే అని భావించిన అవనిగడ్డ పోలీసులు, పులిగడ్డ పంచాయతీ వారు స్పందించి యుద్ధ ప్రాతిపదిక న హైవే వెంబడి ఏర్పాటు చేసుకున్న పళ్ళ దుకాణాలను తొలగించారు. ఇది జరిగి రెండు నెలలైనా గడవకముందే యధావిధిగా పళ్ళ దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు.

## వారధి నిర్వహణను గాలికొదిలేసిన టోల్ ప్లాజా నిర్వాహకులు

పులిగడ్డ–పెనుమూడి వారధి పై రాకపోకలకు టోల్ ప్లాజా నిర్వాహకులు డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ వారధి మెయింటినెన్స్ మాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ వారధి పై రాత్రిపూట విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో మందుబాబులకు నెలవుగా మారింది. చీకటి పడితే చాలు పులిగడ్డ పెనుమూడి వారధి మధ్య భాగంలో కృష్ణానది గాలులు ఆస్వాదిస్తూ మందుబాబులు హల్చల్ చేస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోరు. వారధి పై రాత్రిపూట చిన్నచితక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఎవరికి వారు సర్దుకుపోవటంతో వెలుగు లోకి రావడం లేదు. ఇంత

మిగతా 2లో





# భక్తులకు దూరమైన తీర్థం?

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి బోనాలు ఎక్కడ సమర్పించాలి..?

**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయంలో సంస్కృతి సాంప్రదాయాలను, పురాతన ఆచారాలను ఆలయ వీవో, అధికారులు

2

# యోగాతో ఒత్తిడిని జయించండి




- యోగాచరణతో రోజువారీ పనిలో అద్భుత ఫలితాలు
- యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పడంలో ఉద్యోగ సంఘాలు కీలకపాత్ర పోషించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- యోగా, ధ్యానం.. భారతీయ ఘన వారసత్వ సంపద
- ఏపీ ఎన్జీవో సంఘు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 25, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో, రోజువారీ ఉద్యోగ బాధ్యతల్లో పని ఒత్తిడి ఎదుర వడం సహజమని.. అలాంటి ఒత్తిడిని జయించి, మంచి ఫలితాలు సాధించేందుకు యోగా ఉన్నత మార్గమని, ఈ నేపథ్యంలో

మిగతా 7 లో...



(ఫైల్ ఫోటో)

# సీబీఐకి

## కాంపౌండర్ మృతి కేసు!

- మరణం వెనుక అనుమానాలు..?
- రాష్ట్రపతికి మందాకృష్ణ నివేదిక...!
- గవర్నర్‌ను కలవనున్న కుటుంబ సభ్యులు..?
- లవర్ ను బెదిరించేందుకు ఉరి వేసుకుంటున్నట్లుగా నటించిన వీడియోను చూపించి ఆత్మహత్యగా చిత్రీకరించారంటూ బంధువుల ఆరోపణ...
- సీబీఐ, సిఐడి వస్తే తప్ప తేలని మిస్టరీ అంటున్న ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ నేతలు

2

(మొదటిపేజీ తరువాయి)



గతంలో రహదారి పక్క దుకాణాలను తొలగిస్తున్న పోలీసులు పంచాయతీ వారు (ఫైల్ ఫోటో)

## ఇంకెంత మంది చావాలి?

టెక్నాలజీ పెరిగిన ఈ టోల్గేట్ వద్ద ఫాస్ట్ టాగ్ పనిచేయదు. మోపిదేవి నుండి రేపల్లె వెళ్లాలనుకుంటే పది కిలోమీటర్ల లోపు రెండు టోల్ గేట్లు దగ్గర డబ్బులు చెల్లించాల్సిందే. పనికిమాలిన విషయాల్లో స్పందించే ప్రజాప్రతినిధులు ప్రజలకు ఉపయోగపడే విషయాల్లో ఎందుకు స్పందించడం లేదో పాలకులకే ఎరుక.

## మచిలీపట్నం డివిజన్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా మాధవేంద్రరావు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలలో భాగంగా జరిగిన మచిలీపట్నం డివిజన్ పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షులుగా పివి మాధ వేంద్రరావు, జాయింట్ సెక్రటరీగా కే రామ కోటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మచిలీపట్నం లో డివిజన్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక జరిగింది. డివిజన్ పంచాయతీ అధికారి సీతారామయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించక చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి గా చేస్తున్న పీవీ మాధవేంద్రరావు అధ్యక్షులుగా, మెరుకనపల్లి కార్యదర్శిగా చేస్తున్న కే రామ కోటేశ్వరావు జాయింట్ సెక్రెటరీ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 17 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలియజేశారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధి జీటీవీ రమణ, జిల్లా ట్రెజరర్ ఏఎస్ఆర్ కోటేశ్వరరావులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుడివాడ డివిజన్ కార్యదర్శుల సంఘంకు ఎన్నికైన రమణ, సుస్మిత, నాగరాజు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సంఘం గుడివాడ డివిజన్ ఎన్నికల్లో గుడ్లవల్లేరు మండలంకు అగ్రస్థానం లభించింది. గుడివాడ డివిజన్ పంచాయతీ కార్యదర్శుల సంఘంకు, ఉపాధ్యక్షులుగా బి. వెంకట రమణ, సంయుక్త కార్యదర్శిగా దరిశె సుస్మిత, కార్యనిర్వాహక సభ్యులుగా కె. నాగరాజు లు ఎన్నికయ్యారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘ మాజీ నాయకులు జటివి రమణ, గుడ్లవల్లేరు కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావులు, మండలంలోని కార్యదర్శులు గుడివాడ డివిజన్ కు ఎన్నికైన బి.వి.రమణ, డి.సుస్మిత, కె.నాగరాజు లను శాలువాలతో, పూలమాలలతో సత్కరించి అభినందించారు.

# భక్తులకు దూరమైన తీర్థం?





(మొదటిపేజీ తరువాయి)

మంటగలుపుతున్నారు. వీరిపై దేవాలయ ధర్మాదాయ శాఖ పై అధికారులు ఎలాంటి విచారణ జరపకపోవడంవలన వీరు ఆడిందే ఆట పాడిందే పాటగా జరుగుతుంది. అమ్మవారి భక్తుల మనోభావాలు దెబ్బతీయడానికి వీరెవరు అని ప్రశ్నిస్తున్న భక్తులు. అందిన కాడికి దోచుకుంటున్న వివిధ పాటదారులను అరికట్టలేని వీరు అమ్మవారి ఆలయంలోనీ ఆచారాలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి విశేషంగా భక్తులు అమ్మవారి దేవాలయానికి వస్తుంటారు వారి శక్తి కొలది అమ్మవారికి బోనాలను తయారు చేసుకొని అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు అమ్మవారి దర్శనం అనంతరం అర్చక స్వాములు వారు వారి బోనాలలో కొంత ప్రసాదం తీసి భక్తులకు అందజేస్తారు. అలాంటి విధానాన్ని ఆదివారము నాడు ఆలయ అధికారులు కావాలని తీర్థ ప్రసాదాలను నివేదించే స్థానాలను తొలగించటం పలు విమర్శలకు దారితీసాయి. ఈ విషయాన్ని సూర్యప్రతినిధి మాధ్యమాలలో తెలపగా వెంటనే మరల తీర్థ ప్రసాదములు అమ్మవారు పాల పొంగల్ ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగినది. ఇవి మీడియా వారికి తెలియజేశారు అనే కక్షతో ఈవో,సిబ్బంది ఆ ప్రాంతంలో హుండీ ను ఏర్పాటు చేయటం జరిగిందని వారు వాపోతున్నారు. తీరుమారని పా టదారులు. అమ్మవారి ఆలయంలో వచ్చేటప్పుడు అక్కడ సెల్ ఫోన్ పాటదారులు మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. అదే మన అడిగితే వారిపై తగువు పెట్టుకుంటున్నారు. పాటదారులు సెల్ ఫోను తీసుకెళ్లకూడదని సమాచారాన్ని ప్రచారం చేసి అడగాలి కానీ వారు మహిళలని అడ్డగించి దారిదోపిడిదారుల్లాగా భక్తులపై ఎగబడి వ్యక్తిగతంగా టచ్ చేస్తూ అమ్మవారి పరువును తీస్తున్నారు. సెల్ ఫోన్ పాట సిబ్బందిపై భక్తులు చేదరించుకుంటున్నారు.

చిన్నతీర్థం పెద్ద తీర్థం వద్ద ఇంకా మార్పు రాలేదు. వాహనాల పూజల వద్ద వస్తువుల అమ్మే వ్యక్తి ఎలాంటి బోర్డు పెట్టక పోవడం ఆశాస్పదంగా ఉంది. అమ్మవారి ఆలయంలో పారిశుధ్యం అస్తవ్యస్తం గా ఉన్నది. ఆదివారం కనుక అంతకన్నా మేమేమీ చేయలేం అని అంటున్న శానిటేషన్ సిబ్బంది. ఏది ఏమైనా ఎండోమెంట్ కమిషనర్ దేవాలయాలపై పరిశీలన లేకపోవడం వలన స్థానికంగా ఉన్నటువంటి అధికారులు వారి ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైనది. ఎప్పటికైనా నిద్రావస్థలో ఉన్న ఎండోమెంట్ కమిషనర్ మేల్కొని ఈ దేవాలయం పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# సీబీఐకి కాంపౌండర్ మృతి కేసు!



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుటుంబ సభ్యుల ఫైల్ ఫోటో



(ఫైల్ ఫోటో)

**తిరువూరు మేజర్ న్యూస్ :** అనుమానస్పదంగా తిరువూరు పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదైన కాంపౌండర్ వెంకటేష్ మృతి సంఘటన తిరిగి తాజాగా తెరమీదకు వచ్చేస్తుంది.. మరణం వెనుక అనుమానాలు వ్యక్తం చేస్తున్న బంధువులు, కుటుంబ సభ్యులు వాస్తవాలను పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణ మాదిగ దృష్టికి తీసుకు వెళ్లడంతో డామిట్ కథ అడ్డం తిరిగినట్లయింది.. ఎమ్మార్పీఎస్, మహాజన సంస్థ నేతలతో వాస్తవాలు తెప్పించుకున్న మందాకృష్ణ సీబీఐ విచారణ కోరుతూ విషయాన్ని ఒక ప్రత్యేక నివేదిక ద్వారా రాష్ట్రపతికి సమర్పించినట్లుగా తెలుస్తుంది.. దీంతో ఈ సంఘటన విషయము రాష్ట్రపతి కార్యాలయంకు చేరటం తో రాష్ట్రపతి కార్యాలయం నుండి గవర్నర్ కార్యాలయానికి ఈ విషయం వచ్చే అవకాశం ఉన్నందున ఈ వారంలో వెంకటేష్ మృతికి సంబంధించిన ఆధారాలతో కుటుంబ సభ్యులు, బంధువులు గవర్నర్ ను కలిసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుంది.. ఈ నేపథ్యంలో లాగితే డొంక కదిలినట్టుగా కాంపౌండర్ వెంకటేష్ మృతికి సంబంధించిన పూర్వపరాలు మొత్తం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ప్రజాస్వామ్యవా దులు భావిస్తున్నారు.. ప్రియురాలను బెదిరించేందుకు ఉరి వేసుకున్నట్లుగా నటిస్తూ తీసిన వీడియోను ఆత్మహత్యగా చిత్రీకరించిన్నట్లుగా కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్న నేపథ్యంలో వెంకటేష్ మృతి హత్య లేక ఆత్మహత్య అనే విషయం సీబీఐ విచారణతో తేలిపోనున్నదని ప్రజా సంఘాలు భావిస్తున్నాయి.. కాంపౌండర్ వెంకటేష్ మృతి అనంతరం ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నేతలు విచారణ జరిపిన విషయం తెలిసిందే.. ఒకవైపు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి ఈ సంఘ టన చేరటంతో నిజ నిజాలు బైటికి వచ్చే అవకాశం లేకపోలేదు. తాజాగా ఫైల్ రాష్ట్రపతి టేబుల్ పైకి వెళ్ళటం అక్కడి నుంచి గవర్నర్ విచారణకు వస్తున్నట్లుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ సంఘటనలోని నిందితులు ఊచలు లెక్క పెట్టే అవకాశం ఉందని ఎమ్మార్పీఎస్ నేతలు భావిస్తున్నారు.. ఇది ఇలా ఉండగా ఆత్మహత్య అని ఒక వైపు కొంతమంది వ్యక్తులు ప్రచారం చేస్తుండగా మృతదేహాన్ని పరిశీలించిన కుటుంబ సబ్యులు ఇది ఆత్మహత్య కాదు ముమ్మాటికి హత్య అని వారు ఆరోపిస్తున్నారు. మృతుని శరీరంలో పై పలుచోట్ల గాయాలు ఉండటం, బీర్జాల మీద దెబ్బలు తగిలి కనిపించడం తదితర సంఘటనలు పరిశీలిస్తే ముమ్మాటికీ ఇది హత్యగా భావిస్తున్న పలువురు మొదటినుంచి ఆ దిశగా విచారణకు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.. తాజాగా మృతి అంశం తెరపైకి రావడంతో ఇక విచారణ వేగవంతం కావచ్చునే చర్చ ప్రజల్లో నడుస్తుంది... మృతి పై పలు అనుమానాలు వుండటం తో నిస్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి దోషులను నిగ్గు తేల్చి చట్ట పరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని మృతుని కుటంబ సబ్యులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.... **తరువాయి భాగం మరో సంచికలో..**

# రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్






**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు కమిషన రేట్ పరిధిలోని అన్నీ పోలీసు స్టేషన్ల పోలీసు అధికారులు వారి వారి సిబ్బంది తో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ లకు, లా & ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్ లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాలలో కౌన్సి లింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడిక తో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో





పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్





**సరైన ధ్రువపత్రాలు లేని 48 ద్విచక్ర వాహనాలు, స్వాధీనం**

**అనుమానితులు,పాత నేరస్తులు, రౌడీ షీటర్స్ యొక్క కదలికలపై, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణకు ప్రత్యేక నిఘా.**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లావ్యాప్తంగా నేరాల నియంత్రణకు విశిష్ట కృషి చేస్తున్నారు కృష్ణాజిల్లా పోలీస్ అందులో భాగంగా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు,ఆదేశాల మేరకు, బందరు డిఎస్పి సిహెచ్ రాజా ఆధ్వర్యంలో ఆదివారం బందరు సబ్ డివిజన్ చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని టెంపుల్స్ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ విస్తృతంగా నిర్వహించారు.ఈ ఆపరేషన్స్లో మద్యం అక్రమ రవాణా నివారణ, మాదకు ద్రవ్యాలు, గంజాయి నియంత్రణ, సరైన ధ్రువపత్రాలు లేని ద్వి చక్ర వాహనాల తనిఖీ,పాత కేసుల్లో నిందితుల ఇళ్లల్లో విశృత తనిఖీలు మొదలైనవి నిర్వహిస్తూ నేర నియంత్రణకు విశిష్ట కృషి చేస్తున్నారు. ఎవరైనా అనుమానితంగా తారసపడితే వారి యొక్క వివరాలను సేకరించి గత నేరచరిత్ర ఏమైనా ఉన్నది లేనిది విచారణ చేపడుతున్నారు.ఆదివారం నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో 48 ఎటువంటి పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది సిబ్బంది పాల్గొన్నారు.ఎవరైనా సమస్యలు సృష్టించిన,గొడవలను ప్రేరేపించిన, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని కనుక సామరస్యంతో మెలగి గొడవలు లేకుండా,ప్రశాంతంగా జీవిం చాలన్నారు. ఎవరైనా అనుమానితులు ఎదురుపడితే వారికి సంబంధించిన సమాచారం పోలీస్ వారికి అందజేయాలని తెలియజేశారు.





## సోమవారం నాటి యోగాంధ్ర-2025 షెడ్యూల్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 (జూన్ 21, 2025) ను పురస్కరించుకొని సోమవారం అనగా 26.05.2025 న రాష్ట్రవ్యాప్తంగా 'యోగాంధ్ర 2025' పేరుతో నిర్వహించే ప్రచార కార్యక్రమాల వివరాలను ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, ఐఏఎస్ తెలియజేశారు.. సోమవారం (26.05.2025) నాడు రాష్ట్రం, జిల్లా, మం డలం, గ్రామ స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. యోగా గురు వులు, యోగా శిక్షకులు, వాలంటీర్లు, యోగాభ్యాసకులు, సాధారణ ప్రజలం దరూ ఈ కార్యక్రమాల్లో పేర్లు నమోదు చేసుకుని పాల్గొనవచ్చున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో థీమ్ ఆధారిత యోగా ప్రదర్శనలు, పోటీలు, సామూహిక యోగాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం, కర్నూల్‌లోని ఓర్వకల్‌లో గల హరిత రాక్ గార్డెన్, విజయవాడలోని గాంధీ కొండపై, ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో యోగా ప్రదర్శనలు జరుగుతాయన్నారు. రేపటి కార్యక్రమాల్లో యోగా సంఘాలు, యోగాభ్యాసకుల కోసం ప్రత్యేక థీమ్ ఆధారిత కార్యక్రమాలు ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహిస్తారు. యోగా పోటీల్లో 10-18 సంవత్సరాలు, 19-35 సంవత్సరాలు, 35 సంవత్సరాలకు మించిన వారు పాల్గొనవచ్చు. యోగా కాంపిటేషన్స్: సోలో యోగాలో ఆసనాలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి విభాగాలు ఉంటాయి. గ్రూప్ యోగా, యోగా పాట, చిత్రలేఖనం, యోగా నాటకం, నాట్యం, క్విజ్, పోస్టర్, నినాదం, వ్యాసం, షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ, రంగోలి వంటి పోటీలు కూడా నిర్వహిస్తారు. ఉదయం 7.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు వీటిని నిర్వహిస్తారు. తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలని ప్రభుత్వం కోరుతోంది. మరిన్ని వివరాలకు స్థానిక ఆరోగ్య అధికారులను, జిల్లా కలెక్టర్ కార్యాలయాలను సంప్రదించవచ్చని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, ఐఏఎస్ తెలియజేశారు.

## స్నేహితుడికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**ప్రమాదంలో గాయపడిన స్నేహితునికి 41వేల ఆర్థిక సాయం**



**చల్లపల్లి మేజర్ న్యూస్:** చల్లపల్లి ఎస్ ఆర్ వై ఎస్ పి కళాశాలలో 1997-98 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న తమ స్నేహితుని కి మేమున్నామంటూ అండగా నిలబడ్డారు. తమతో పాటు చదివిన కిషోర్ అనే వ్యక్తి రెండు సంవత్సరాల క్రితం ప్రమాదానికి గురవటంతో కాలు విరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు నడవలేని స్థితిలో కనీసం పనికి కూడా వెళ్ళలేని స్థితిలో ఉండటంతో విషయం తెలుసుకున్న కిషోర్ స్నేహితు లు అందరూ చేయి చేయి కలిపి తమ వంతు సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. సమకూర్చిన మొత్తం 41 వేల రూపాయల నగదును ఆదివారం కిషోర్కు అందజేశారు. నగదు అందజేసిన వారిలో వెనిగళ్ళ తారక జగదీష్, పులి బాబ్జి, గంజాల శ్రీను సుబ్రహ్మణ్యం, ఖాజా బాబు, కిషోర్లు ఉన్నారు.

## నిబంధనల మేరకే మద్యం అమ్మకాలు జరపాలి

**ఎక్సైజ్ సిఐ అశ్రపున్నిసా బేగం**



**కంచికచర్ల మే 25 మేజర్ న్యూస్ :** కంచికచర్ల, వీరులపాడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 8 వైన్ షాపుల ను పెట్రోలింగ్ లో భాగంగా శనివారం రాత్రి తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశ్రపున్నిసా బేగం తెలిపారు. మద్యం దుకాణాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకే అమ్మకాలు చేయాలని, బిజినెస్ షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకే మద్యం అమ్మకాలు జరపాలి అన్నారు. రాత్రి 10 గంటల తర్వాత మద్యం అమ్మకాలు చేయవద్దని అదేవిధంగా అనధికారికంగా మద్యం షాపులో దగ్గర మద్యం సేవించడానికి అనుమతించవద్దని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపైన ఎక్సైజ్ చట్టం ప్రకారం శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. పెట్రోలింగ్ లో సిఐ తో పాటు ఎక్సైజ్ ఎస్సై గాలిబ్ సాహెబ్, సిబ్బంది పాల్గొన్నారు.



## మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### పార్టీ కార్యకర్తలకు పిలుపు ఇచ్చిన టీడీపీ నేతలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** కడపలో ఈ నెల 27 నుంచి 29 వరకు జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీడీపీ నేతలు పిలుపునిచ్చారు.. ఆదివారం సాయంత్రం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నేతలు బొబ్బా గోవర్ధన్, కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే శ్రీనివాసరావు, మెండు లక్ష్మణరావు, కర్రా సుధాకర్,పర్చూరి దుర్గాప్రసాద్, పరిసే చలపతి, మేడికొండ విజయ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బొబ్బా గోవర్ధన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు తరలి వెళ్లేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అవనిగడ్డ నుంచి సోమవారం సాయంత్రం లగ్జరీ బస్సులు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.. అదేవిధంగా 29 వ తేదీన జరిగే బహిరంగ సభ కోసం నియోజకవర్గం లోని ఆరు మండలాల నుంచి ప్రత్యేకంగా బస్సులు అందుబాటులో ఉంచుతున్నామని, మహానాడుకు వెళ్లే ఉత్సాహం ఉన్న వారు నియోజకవర్గ తెలుగుదేశం కార్యాలయంలో గానీ మండల పార్టీ అధ్యక్షులు లేక బాధ్యులను గానీ సంప్రదించి వారి పేర్లు ముందుగా నమోదు చేయించుకోవాలని అవసరాన్ని బట్టి అదనపు బస్సుల ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.. సీనియర్ నేతలు కొల్లూరి వెంకటేశ్వర రావు, బండే శ్రీనివాసరావు,మెండు లక్ష్మణరావు, కర్రా సుధాకర్, పరిసే చలపతి రావు,పర్చూరి దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి మహానాడుకు కడప వచ్చే కార్యకర్తలు అభిమానులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, హాజరయ్యే కార్యకర్తలు తమ ఐడీ కార్డులు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

## మన్ కి బాత్‌లో రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్



**నందిగామ, మే 26, మేజర్ న్యూస్:** మండలం లోని మునగచర్ల గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో గంటా కృష్ణ ఇంటి వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనకి బాత్ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర సంఘటన మంత్రి ఎన్ మధుకర్ ప్రజలతో కలిసి మనకి బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతి నెల చివరి ఆదివారం జరిగే ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం భారతదేశంలో జరిగే వస్తువులు ఉత్పత్తులు విదేశీయులంతా భారత దేశ వస్తువులకు ప్రాముఖ్యత ఇవ్వటం ప్రజలందరూ వ్యాపారంలో ఎలా రాణించాలి రాణించిన వారిని మనకి బాత్ కార్యక్రమంలో వారిని గురించి మాట్లాడడం వ్యవసాయం వ్యాపారం ఉద్యోగం చిన్న తరహా వ్యాపారాలు తేనె పట్టు పరిశ్రమలు కాగితపు మిల్లులు క్రీడారంగాలు ఎలా ముందుకు వెళ్లాలో ఎలా భారత్ అభివృద్ధి చెందాలో అభివృద్ధి చెందిన వారిని ఎలా ఎంకరేజ్ చేయాలో అని మనసులో మాటలు ప్రధానమంత్రి ప్రజలందరితో మమేకమై విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ అహల్య భాయ్ హోల్కర్ కి నివాళులర్పించి ఆమె 300 వ జయంతి వారోత్సవాల్లో భాగంగా ఆమె చేసిన సేవలు, కాశి.,వారణాసి. శ్రీశైలం వంటి అనేక వందల దేవాలయాలు నిర్మించారని ఆమె దేశానికి ప్రధమ రాణిగా పరిపాలించారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో. కన్వీనర్ తొర్లికొండ, సీతారామయ్య. కొకన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు. బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఏర్పడిన పార్టీ మన తెలుగుదేశం




### మహానాడు పసుపు పండుగకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలి

### ప్రముఖ తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ గొర్రెపాటి శ్రీనివాస్ చంద్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలో గల ప్రముఖ తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ గొర్రెపాటి శ్రీనివాస్ చందు ను 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్, డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,గంజాల రవికుమార్, ప్రధాన కార్య దర్శి కొనకళ్ళ భాను ప్రసాద్ లు తెలుగుదేశం పార్టీ ప్రముఖ ఎన్నారై గొర్రెపా టి శ్రీనివాస్ చందు ను మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కట్టిన లక్ష రూపాయల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డును, మహానాడు ఆహ్వాన పత్రికను ఆదివారం అందజేశారు.ఈ సంద ర్భం గా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ ప్రముఖ ఎన్నారై, గొర్రెపాటి శ్రీనివాస్ చంద్ మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహించే మన పార్టీ పసుపు పండుగ మహానాడుకు తెలుగుదేశం పార్టీ నాయకత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని, ఈ మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఎన్నారైలు కూడా తరలి వస్తున్నారు అన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడు మన తెలుగుదేశం పార్టీ శ్రేణుల అందరి పండుగ అని, మొదటి రెండు రోజులు ప్రతినిధుల సభ, పార్టీ సంస్థా గత నిర్మాణం, పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్తు కార్యచరణ, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై చర్చ, తీర్మానాల ఆమోదం తదితర కార్యక్రమాలు ఉంటా యని, మూడో రోజు ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తారు అన్నారు. మహానాడు ఏర్పాట్లను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అందరూ పెద్ద ఎత్తున కడప తరలివచ్చి మన పసుపు పండుగ మహానాడు ను విజయవంతం చేయవలసిన బాధ్యత తెలుగుదేశం పార్టీ శ్రేణుల అందరిపై ఉంది అన్నారు. కడపలో జరిగే మహానాడుతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల లో ఎంతో నూతన ఉత్సాహం వస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గము నుం డి నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో మన పసుపు పండుగ మహానా డు ను దిగ్విజయం చేయాలని ప్రముఖ తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ గొర్రెపా టి శ్రీనివాస్ చంద్ సూచించారు. తెలుగు వారు ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసం స్వర్గీయ అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంతో పాటు, తెలుగువారు ఎక్కడ ఉన్నా వారి అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ మన తెలుగుదేశం పార్టీ అన్నారు.తెలుగువారి గౌరవాన్ని కాపాడే విధంగా స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే, తెలుగువారి సత్తాను ప్రపంచవ్యాప్తం చేసేందుకు చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. యువగళం పాదయాత్రతో నారా లోకేష్ ప్రజా సమస్యలు తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారు అన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 26 వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక –మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభు త్వం వికేంద్రీకరించినట్లు ఆమె తెలిపారు. ఇందు లో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజ న్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాల యాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక–మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపం లోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఇంచార్జ్ కలెక్టర్ కోరారు.



# యోగాంధ్రలో జిల్లా ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** యోగాంధ్ర కార్యక్రమం లో జిల్లా ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ఒక ప్రకటనలో కోరారు.వచ్చే జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున విశాఖప ట్నంలో జరిగే కార్యక్రమాల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటున్నారన్నారు. అదే సమయం లో జిల్లాలో పెద్ద ఎత్తున ప్రజలందరూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తూ ఉందన్నారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికి తిరిగి యోగాంధ్ర కార్యక్రమం గురించి ప్రజలందరికీ తెలియ జేసి వారి పేర్లను యోగాంధ్ర యాప్ లో నమోదు చే యాలని



ఇప్పటికే సూచించామన్నారు. ఆ ప్రక్రియ ముమ్మరంగా జరుగుతోం దన్నారు. ప్రజలందరూ సిబ్బందికి సహకరించి వచ్చే జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. అంతేకా కుండా జిల్లా అధికారులు వారి కార్యాలయపు ఉద్యోగులందరికీ యోగాంధ్ర యాప్ https://yogandhra.ap.gov.in/#/home/yogaలో పేర్లు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లను యోగా ప్రోటోకాల్ పై శనివారం డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో, ఆదివారం జడ్పీ కన్వెన్షన్ హాలులో న్యూఢిల్లీలోని యోగా శిక్షణ సంస్థ తో పాటు టి వో టి ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మండల కేంద్రాల్లో ఒక అనువైన ప్రదేశాన్ని గుర్తించి అక్కడ మాస్టర్ ట్రైనర్ల ద్వారా గ్రామస్థాయి ట్రైనర్లకు యోగ శిక్షణ తరగతులు నిర్వహించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు ఎంపిక చేసిన నిర్ణీత ప్రదేశాల్లో మాస్టర్ ట్రైనర్లు గ్రామస్థాయి ట్రైనర్లకు శిక్షణ ఇస్తారన్నారు.గ్రామాల్లో స్థానికంగా ఉన్న యోగ సంఘాల శిక్షకులను, యోగ నిర్వ హించే యోగ శిక్షకులను,ఆసక్తి ఉన్న క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులను గ్రామస్థాయి ట్రైనర్లుగా శిక్షణ పొందేందుకు.గుర్తించాలన్నారుప్రజల్లో యోగ పై అవగాహన కలిగించేందుకు ఈ నెల 27వ తేదీన పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నా రు. జిల్లాలో గుర్తించిన 4 ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో యోగా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వ హిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 31వ తేదీన మంగినపూడి బీచ్ లో, వచ్చే జూన్ నెల 6 వ తేదీన కూచిపూడి లోని శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రం లో, జూన్ 13వ తేదీన ప్రముఖ గౌతమ బుద్ధ క్షేత్రమైన ఘంటసాల లో, జూన్ 19 వ తేదీన మోపి దేవిలోని శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వచ్చే జూన్ 13వ తేదీన జిల్లాస్థా యిలో జూనియర్లకు, యువతకు, సీనియర్లకు యోగా పోటీలు నిర్వహిస్తా మన్నారు. ఇందులో భాగంగా యోగ పై వ్యాసరచన, గీతాలు, చిత్రలేఖనము, యోగా బృందము, షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ, క్విజ్, గోడపత్రాలు, నినాదాలు, స్కిట్, రంగోలి వంటి పోటీలు నిర్వహిస్తామన్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ యోగా కార్యక్రమాల్లో యోగా గురువులు, యోగ శిక్షకులు, యోగ స్వచ్ఛంద కార్యకర్తలు, ఆసక్తి కలిగిన వారు, యోగ సాధకులు, సాధారణ ప్రజలు అందరూ విరివిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# అశుభ్రతకు ఆనవాళ్లు కంచికచర్ల మండల అభివృద్ధి కార్యాలయం





**కంచికచర్ల మే 25 మేజర్ న్యూస్ :** కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయం ముందు మురికి నీరు నిలిచి అశుభ్రానికి ఆనవాళ్లుగా తయారైంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికిని అధికారులు కానీ, గత నాయకులు, ప్రస్తుత నాయకులు కానీ ఎటువంటి చలనం లేకుండా ఉండటంతో మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు వారి గదిలలో ఏసీలు,ఫ్యాన్లు కింద కూర్చొని విలాసవంతంగా గడుపుతున్నారు. కార్యాలయ ఆవరణ మాత్రం మురికి కూపంగా ఉన్నప్పటికిని పట్టించుకోని పరిస్థితి నెలకొంది. మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలోనే అభివృద్ధి కుంటు పడటం పలు విమర్శలకు దారితీస్తుంది. కార్యాలయ ఆవరణ పరిస్థితి ఇలా ఉంటే మండలంలోని గ్రామాలను,మండల కేంద్రాన్ని అధికారులు,నాయకులు ఏం బాగు చేస్తారని పలు రకాల ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు కార్యాలయానికి వచ్చామా చల్లటి ఏసీ ఆఫీస్ గదుల్లో కూర్చున్నామా వెళ్ళామా అనే విధంగా వారి పనితీరు కనబడుతుంది. నిత్యం మండలంలోని గ్రామాల నుండి ప్రజలు కార్యాలయాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వర్షం కురిసి నాలుగు రోజులైనప్పటికిని మండల పరిషత్ కార్యాలయ ఆవరణ మురికి కూపంగా మారడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు నాయకులు ఏమీ పట్టనట్లు వ్యవహరించటం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# శివాలయంలో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజశేఖర్ స్వామి వారి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. చతుర్దశి మాస శివరాత్రి,స్వామి వారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం నుండి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉదయం బిందితీర్థం, బలి హరణ, అభిషేకాలు హోమక్రతువు కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఘంటసాల రాజశేఖర శర్మ ఘంటసాల సత్యనారాయణ శర్మ, పవన్ కుమార్ వేదమంత్రోత్సవాల నడుమ వైభవంగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని లింగాష్టకం పారాయణం చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు స్వయంగా పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.



## వీరాస్వామిన్ కి రాఘవపురం గ్రామస్తుల సన్మానం

**నందిగామ, మే 26, మేజర్ న్యూస్:** మండలంలోని రాఘవపురం గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి, రెండవసారి నందిగామ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు అయినా వీరంకి వీరాస్వామిన్‌నీ ఘనంగా శాలువాలతో సత్కరించి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చెన్నుపాటి సాంబశివ రావు, యూనిట్ ఇంచార్జ్ గరివిడి సురేష్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెసరమల్లి సుబ్రహ్మణ్యం, పెసరమళ్ళి యేసు, అత్తులూరి లక్ష్మణరావు, కోటారామయ్య,పెర్నా నాగేశ్వరావు, రామిరెడ్డి సాంబయ్య, టోల్గేట్ నాయక్, కొండనాయక్,, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు



**నందిగామ, మే 26, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, నందిగామ శాస నసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నంది గామలో అభివృద్ధి పరుగులు పెడుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ వరలక్ష్మి అన్నారు. పట్టణ పరిధిలోని మూడవ వార్డు జండా చెట్టు వద్ద, హనుమంతు పాలెం గ్రామంలో నూతన నిర్మాణ బోరు పనులకు కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ పరిధిలో గత ప్రభుత్వ పాలనలో నిరుపయోగంగా పడి ఉన్న బోరు మరమ్మత్తు పనులను పూర్తి చేశామని ప్రస్తుత నీటి ఎద్దడి కలిగి ఉన్న ప్రాంతాలలో దాదాపు 24 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా 21 బోరు పాయింట్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారా యణ, డిసి చైర్మన్ రాట కొండ చం ద్రశేఖర్, మూడవ వార్డు ఇన్చార్జి షేక్ ఇమామ్ జానీ, కూటమి నాయకు లు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## గ్రంథాలయ అధికారి ప్రభుదాస్ ఇకలేరు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ గ్రేడ్ వన్ గ్రంథాలయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న జుజ్జవరపు ప్రభుదాస్ తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఆదివారం ఆకస్మికముగా మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థి విద్యార్థులు ఆయన చిత్రపటానికి గ్రంథాలయంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థి విద్యార్థులను ఎంతో ప్రోత్సహిస్తూ వారి మన్ననలను అందుకున్న మహోన్నత వ్యక్తి ప్రభుదాస్ అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆయన సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు నివాళులు అర్పించిన వారిలో పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వర రావు, లుక్కా ప్రతాప్ సురేంద్ర, అటెండర్ బండి కృపారావు, గ్రంధాలయ పాఠకులు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు వీర కుమారి, సాహితీవేత్తలు గుడిసేవ విష్ణు ప్రసాద్, సింహాద్రి పద్మ, దీవి ఝాన్సీ లతోపాటు పలువురు తమ సంతాపాన్ని తెలియజేశారు.

## మునీశ్వరరావు స్ఫూర్తి ప్రదాత



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అరవై ఏళ్ల వయసులోనూ కడప మహానాడుకు సైకిల్ యాత్ర చేపట్టిన మునేశ్వరరావు నేటి యువతకు స్ఫూర్తిప్రదాత అని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. ఆదివారం కోడూరు నుండి కడప మహానాడుకు సైకిల్ యాత్ర చేపట్టిన ధూళిపూడి మునేశ్వరరావుకు అవనిగడ్డలో టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. పండ్లు బహుకరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గుడివాక శివరావు, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మాజీ వైస్ ఎంపీపీ లుక్కా వెంకట పిచ్చియ్య, టీడీపీ జిల్లా కార్యదర్శి విశ్వనాధుని మురళీమోహన్, చందన నరసింహారావు, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు లింగం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై ప్రజలకు అవగాహన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఏదన్నా సమస్యలు తలెత్తినప్పుడు అందుబాటులో ఉన్న ఐ సి టి సి సెంటర్లను సందర్శించి సందేహాలు నివృత్తి చేసుకోవాలని వీధి నాటకాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో గుడివాడకు చెందిన కళాకారులు అవగాహన కల్పించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పర్యవేక్షణలో కృష్ణా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సమర్పణలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎయిడ్స్, లెప్రసి వారి నిర్వహణలో జిల్లాలోని ప్రజలకు హెచ్ఐవి నియంత్రణకు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఐసిటీసి సెంటర్లు ఏఆర్టి మందులు పిపిటిసి కేంద్రాలు మొబైల్ ఐసిటిసి కేంద్రాలు రక్తదానం తదితర వ విషయాలపైఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, గైడ్ స్వచ్ఛంద సేవా సంస్థ పిఎం శశికళ, వైద్య సిబ్బంది, ఎంపీ హెచ్ ఈ ఓ రెడ్డయ్య, ఆశ వర్కర్లు ఏఎన్ఎంలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఉప్పాల రాము



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** వివాహ వేడుకలకు పెడన నియోజవర్గం వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ ఉప్పాల రాము హాజరయ్యారు. ఆదివారం బంటుమిల్లి విజయలక్ష్మి కన్వర్షన్ హాల్లో రామవరపు మోడీ గ్రామానికి చెందిన గూడవల్లి శ్రీనివాసరావు కుమారుడు వివాహానికి హాజరయ్యారు.వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలలో బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల నాగేశ్వరరావు బండారు చంద్రశేఖర్, యెనుమల కొండ, మట్ట నాగబాబు, కమల్ భాష, గౌరిశెట్టి నాని తదితరులు హాజరయ్యారు.



## కారు డివైడర్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి, ఐదుగురికి గాయాలు

**నందిగామ, మే 26, మేజర్ న్యూస్:** పట్టణ శివారు అనాసాగరం ఫ్లైఓవర్ పై కారు డివైడెడ్ ని ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా ఐదుగురికి గాయాలయ్యాయి. హైవే పోలీసుల ద్వారా నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం తెలంగాణ రాష్ట్రం కాలేశ్వరం సరస్వతి పుష్కరాలు ముగించుకొని తిరిగి వస్తుండగ కారు డ్రైవర్ నిద్రమత్తులో డివైడర్ ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడు కృష్ణాజిల్లా పెద్ద పారుపూడి మండలం వెంట్రపగడ గ్రామానికి చెందిన చింటూరి వెంకటేశ్వ రరావుగా సమాచారం, మృతదేహాన్ని నందిగామ మార్చురికి తరలించి అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా కౌతరం హైస్కూలు పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం, కౌతరంలోని శ్రీకానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. అప్పటి ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి, నేటి ప్రధానోపాధ్యాయురాలు పద్మావతిలు అతిథులుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆత్మీయ సందడి చేసింది. కౌతరం జడ్పీ హైస్కూలు వేదికగా విద్యార్థుల అనుభవాలను పంచుకుంటూ, ఉపాధ్యాయ బృందం ఆదర్శ బోధకులుగా తమకు విద్యాబోధన చేసిన తీరుతెన్నులు, నెమరువేసుకున్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలతో, బహుమతి ప్రదానాలతో కౌతరం హైస్కూలును ఉర్రూతలూగించారు. కార్యక్రమంను లక్ష్మీ కుమారి, శ్రీనివాసరావు, వెంకట ప్రసాద్, సత్యనారాయణ, కుందేటి శ్రీనివాసరావు, చిట్టిబొమ్మ ప్రసాద్ లు పర్యవేక్షించి ఆద్యంతం ఆత్మీయతలు ఉట్టిపడేలా చేసారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కైలే



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పమిడిముక్కల మండల పరిధిలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు మరణించగా వారి కుటుంబాలను, అలాగే గాయపడిన ఆశా వర్కర్లను పామర్రు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పరామర్శించారు. పమిడిముక్కల మండల పరిధిలోని మర్రివాడ, తాడంకి గ్రామాల్లో పర్యటించిన కైలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆశా కార్యకర్త ఊటుకూరు దుర్గ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇదే ప్రమాదంలో గాయపడిన తాడంకి గ్రామానికి చెందిన మాగంటి సుజాత, మర్రివాడ గ్రామానికి చెందిన గుండె నిర్మల జ్యోతి, గుండె మల్లేశ్వరి లు శస్త్ర చికిత్సలు చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని కూడా కైలే అనిల్ కుమార్ పరామర్శించారు. ఈ పర్యటనలో అనిల్ కుమార్ తో పాటు వైఎస్ఆర్ పార్టీ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.

# మహానాడుకు పెద్దఎత్తున తరలి రండి : యార్లగడ్డ



**గన్నవరం, మే 25, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా జరిగే మహానాడు కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీ నుండి కడపలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. ఆదివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ 43 ఏళ్ళ క్రితం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి రాష్ట్రంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా వారి మనసుల్లో సుస్థిర స్థానం పొంది, ఆరాధ్య దైవంగా మారారని పేర్కొన్నారు. మన దేశం సినిమాతో సినీ కెరీర్ ను ప్రారంభించిన ఎన్.టీ.ఆర్ నా దేశం సినిమా అనంతరం రాజకీయాల్లో ప్రవేశించి తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి కేవలం 9 నెలల కాలంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన మహోన్నత వ్యక్తి ప్రజానాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. వరి అన్నం లగ్జరీగా ఉండే ఆ రోజుల్లో పేదలందరికీ అందరికి వరి అన్నం అందించాలని లక్ష్యంతో కిలో రెండు రూపాయలు బియ్యం పథకం ప్రవేశ పెడితే తదుపరి వచ్చిన ఏ ప్రభుత్వం కూడా ఆ పథకాన్ని రద్దు చేసే సాహసం చేయకపోవడం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకం ప్రాధాన్యతను తెలియచేస్తుందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు అని చెప్పారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఆయన పేద, బడుగు, బలహీన వర్గాల వారికి తగు అవకాశాలు కల్పిస్తూ వారిని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేశారని చెప్పారు. తదుపరి అధికార పగ్గాలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటి రంగాన్ని ప్రోత్సహించడంతో నేడు మన తెలుగువారు ప్రపంచ దేశాల్లో ఐటీ రంగంలో ఓ వెలుగు వెలుగుతున్నారని వెంకట్రావ్ గుర్తు చేశారు. గతంలో హైదరాబాద్ నుండి రూ.90 కోట్ల ఉన్న ఐటీ ఎగుమతులను చంద్రబాబు నాయుడు రూ. 2.60 లక్షల కోట్లకు పెంచటం ఆయన పరిపాలన దక్షతకు ఉదాహరణగా పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చిన నారా లోకేష్ ఆ దిశగా శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. కార్యకర్తల సంక్షేమం కోసం బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దన కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు ప్రయోజనం కలిగించారని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఒక పండుగ లాంటిదని ఈ పండుగను విజయవంతం చేసేందుకు గన్నవరం నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కదిలి రావాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు.

# రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట మే 25 మేజర్ న్యూస్ :** పట్టణంలో గల ప్రాంతీయ పశు వైద్యశాలలో పశువుల దాన 50% సబ్సిడీ పై నియోజకవర్గంలో 500 మంది రైతులకు 50 కేజీల బ్యాగ్ చొప్పున 500 మంది రైతులకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. రాబోయే కాలంలో ఈ అవకాశాన్ని పసుపోషకులు ఉపయోగించుకొని అత్యధిక పాల దిగుబడి పొందాలని సూచించారు. రైతులకు ఏ కష్టం వచ్చినా మీ వెన్నంటే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ భవానీ ప్రసాద్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ శ్రీను నాయక్, డాక్టర్ మురళీకృష్ణ, రావూరి శ్రీను, గుమ్మ వెంకటేష్, పసుపోషకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ



**జగ్గయ్యపేట: మే 25 మేజర్ న్యూస్ :** డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్ జగ్గయ్యపేట వారు పాలేరు లో నిర్వాహించిన వేసవి సెలవుల ఉచిత ఈత శిక్షణా తరగతుల లో కొత్తగా 78 మంది బాల బాలికలు, మహిళలు పాల్గొన్నారు. ఈ ఉచిత ఈత శిక్షణా తరగతులు కోచ్ దంపతులు పొట్టా బత్తిన పాండురంగారావు. లక్ష్మి, దంపతుల ఆధ్వర్యంలో డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారు పాలేరులో నిర్వహించారు. శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం డాక్టర్ సామినేని దీపక్ కుమార్ చేతుల మీదుగా మొదటి విడతగా 25 మంది కి సర్టిఫికెట్స్ అందించడం జరిగినది. ఈ శిక్షణా తరగతులు కార్యక్రమమునకు అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కలలి నరేష్, అడ్డగోట్టం రమేష్ బాబు అదనపు కోచ్ లుగా ప్రత్యేక సహాయ సహకారాలు అందించారు. సర్టిఫికెట్ ప్రధాన కార్యక్రమానికి ప్రెసిడెంట్ మందడపు శ్రీనివాసరావు, టీం మేనేజర్ అన్నంనేడి కళ్యాణ్, కోశాధికారి పరిణయం రమాదేవి, అడ్డగోట్టం రమేష్ బాబు, కోచ్ పొట్టాబత్తిన సందీప్ నేతృత్వం వహించారు. శిక్షణ పొందిన వారిని ఉపాధ్యాయులు పర్చ లక్ష్మణరావు, అసోసియేషన్ కోఆర్డినేటర్ యలదండి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కూరపాటి సరిత దేవి, గంధం రాంబాబు, తుమ్మడపు నారాయణ, శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తరువాత జరిగే పోటీలకీ అందరు సంసిద్ధం కావాలని వారికి అసోసియేషన్ సహాయ సహకారాలు అందిస్తుందని డాక్టర్ సామినేని దీపక్ కుమార్ తెలియజేశారు.

# యోగాతో ఒత్తిడిని జయించండి







(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాచరణకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.

యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా ఆయుష్ శాఖ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు శారదా కళాశాల వద్ద జరిగిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ ఎన్‌జీవో, ఐకాస నేతలు, ఉద్యోగులతో కలిసి పాల్గొని యోగాసనాలు వేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాసోత్సవాల అయిదో రోజు, థీమ్ యోగా రెండో రోజున ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో యోగా కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని.. ఉద్యోగ సంఘాల నేతలు తమ తమ పరిధిలోని ఉద్యోగులకు యోగా విశిష్టత గురించి వివరించి, జీవితాంతం ప్రతిరోజూ యోగాను ఆచరించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో యోగాను ఆచరించేలా చూడాలన్నారు. యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం దృఢమవుతుందని, దీనివల్ల సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యం వంటివి సొంతమవుతాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు వీలుగా యోగాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నామని, వీటిలో ఉద్యోగులు కీలక భాగస్వాములై విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

### యోగా, ధ్యానం.. భారతీయ ఘన వారసత్వ సంపద

### ఏపీ ఎన్‌జీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్

యోగా, ధ్యానం అనేవి మన భారతీయ ఘన వారసత్వ సంపద అని, వాటిని నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు ఆచరిస్తున్నాయని, మనం కూడా దైనందిన జీవితంలో యోగా, ధ్యానాన్ని భాగం చేసుకొని ముందడుగు వేయాలని ఏపీ ఎన్‌జీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల ముందు నుంచి ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. జిల్లాలో గౌరవ కలెక్టర్ సారథ్యంలో ప్రత్యేకంగా రోజూ థీమ్ ఆధారిత కార్యక్రమాలు నిర్వహిస్తుండటం, వాటిలో తాము కూడా భాగస్వాములవుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఒత్తిడిని జయించేందుకు యోగా, ధ్యానం అనేవి గొప్ప మార్గాలని శతాబ్దాల కిందటే రుజువైందని, ఈ సంపదను భావితరాలకు అందించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఏపీ ఎన్‌జీజీవో, ఐకాస కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. పేద విద్యార్థులకు ఆర్టిస్టిక్ యోగాలో శిక్షణ ఇస్తూ, యోగాకు గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తున్న ట్రైనర్ బి.శిరీష ముమ్ముందు ఇదేవిధమైన కార్యక్రమాలను నిర్వహించేందుకు వీలుగా రూ. 10 వేలు తక్షణ సహాయంగా ప్రకటిస్తున్నట్లు విద్యాసాగర్ తెలిపారు.

కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీవో జిల్లా కార్యవర్గ అధ్యక్షులు డి.సత్యనారాయణ, సహాధ్యక్షులు వీవీ ప్రసాద్, కార్యదర్శి పి.రమేష్, నగర శాఖ అధ్యక్షుడు సీవీఆర్ ప్రసాద్, కార్యదర్శి షేక్ నజీరుద్దీన్, యోగాంధ్ర నోడల్ అధికారి, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.















## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదానానికి విరాళం



**పెనుగంచిప్రోలు మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు నిత్య అన్నదాన పథకానికి గుంటూరు జిల్లా నిడుముక్కల గ్రామ వాస్తవ్యులు గడ్డిపాటి పద్మావతి కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకుని నిత్య అన్నదాన పథకమునకు 15,000 వేల రూపాయలు విరాళము ఆలయ పాలకవర్గ సభ్యులు బెజవాడ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. వారికి ఆలయ అర్చకులు,వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు.
ఆని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## వెంకయ్య కు నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు



**పామర్రు మే 25 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పామర్రు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పామర్తి వెంకయ్య శనివారం రాత్రి హఠాన్మరణం చెందారు. కాగా ఆదివారంవెంకయ్య పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి నాయకులు ఘన నివాళులు అర్పించారు. కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్, పామర్రు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కేదారాసిపల్లి వెంకట శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

## గుడివాడ డివిజనల్ కమాండర్‌గా మేజర్ జల్లి మోషే



**పెదపారుపూడి మే 25 మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదపారుపూడిలోని రక్షణ సైన్యం దేవాలయంలో గుడివాడ డివిజనల్ కమాండర్ గా నూతనంగా నియమితులైన మేజర్ జల్లి మోషే - మేజర్ జల్లి మేరీ కుమారి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ రక్షణ సైన్యం 150 దేశాల్లో పని చేస్తోందని సాంఘిక, సామూహిక, సువార్త, సేవలు అందిస్తుందని తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘ కాపరి మేజర్ విజయ్ కుమార్, మేజర్ రూతు కుమారి, సంఘ పెద్దలు దగాని జోసఫ్, నత్తా భూషణ్ కుమార్, గూడపాటి భాస్కరరావు, గృహ సమితి సభ్యులు దగాని గ్రేస్, పీక పద్మ, సండే స్కూల్ టీచర్ ఖమ్మం జీవనప్రియ, నత్తా సోనియా, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళు



**జగ్గయ్యపేట 25 మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్దన్ సారథ్యంలో జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత నేత్ర పరీక్ష వైద్య శిబిరంలో భాగంగా గత వారంలో జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరంలో 92మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి కళ్ళజోడు అవసరమని డాక్టర్లు గుర్తించడం జరిగింది. ఆదివారం 92 మందికి జయప్రద ఫౌండేషన్ వారి సహాయంతో ఉచితంగా కళ్ళజోడులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళజోడుల లబ్ధిదారులు మాట్లాడుతూ జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు బండిపాలెం గ్రామ సర్పంచ్ అడుసుమల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష





**10,381 మంది అభ్యర్థులకు గాను పేవర్-1కు 5,716 మంది, పేవర్-2కు 5,665 మంది హాజరు..**

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. 10,381 మంది అభ్యర్థులకుగాను గాను ఉదయం పేపర్-1కు 5,716 (55.1 శాతం) మంది, మధ్యాహ్నం పేపర్-2కు 5,665 (54.6 శాతం) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలలో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా పరీక్ష నిర్వహణను పర్యవేక్షించామన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి లోకల్ ఇన్స్పెక్టింగ్ కమ్ లైజన్ ఆఫీసర్, రూట్ అధికారులు, సూపర్వైజర్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా సిబ్బంది తదితరులు సమన్వయంతో పనిచేసిపరీక్షను విజయవంతంగా నిర్వహించారన్నారు.

అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా సక్రమంగా ప్రశాంతంగా ప్రిలిమినరి పరీక్ష నిర్వహించిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు. విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.

# మునేశ్వరరావు లాంటి అభిమానులు కలిగి ఉండటం టీడీపీ అదృష్టం





**కోడూరు మేజర్ న్యూస్ :** ధూళిపూడి మునేశ్వరరావు లాంటి అభిమానులు కలిగి ఉండటం తెలుగుదేశం పార్టీ అదృష్టమని మీలాంటి అభిమానులను పార్టీ ఎన్నటికీ మరిచిపోదని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 27,28,29 తేదీలలో కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక కార్యక్రమం మహానాడు కు కోడూరు గ్రామం నుండి తెలుగుదేశం పార్టీకి అభిమాని ధూళిపూడి మునేశ్వర రావు సైకిల్ మీద బయలుదేరిన యాత్రను మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బండే శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పిల్లి మల్లికార్జునరావు, మందపాకల, కోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులు అప్పికట్ల రవీంద్రబాబు, బొలిశెట్టి వెంకటేష్ కోడూరు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పూత బోయిన శ్రీనివాసరావు, కాగిత శివప్రసాద్, కనక మేడల హరి, జనసేన నాయకులు బడే సాయి తదితరులు పాల్గొని ధూళిపూడి మునేశ్వర రావును పూలమాలలు వేసి దృశ్యాలువాతో సన్మానించి మిఠాయిలు పచ్చిపెట్టారు.

# శ్రీకొండలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్







**లక్షా పదివేల వెండిబిందె సమర్పించిన కమలాపురం దంపతులు తాడిశెట్టి రంగమన్నార్, భ్రమరాంబ**

**శ్రీకొండలమ్మను దర్శించుకున్న 25వేల భక్తుల మొక్కుబడులు, పాలపొంగళ్ళు**

**తాగునీరు, చల్లని మజ్జిగ ఏర్పాట్లు చేసిన ఇఓ, బందోబస్తు ఏర్పాట్లు చేసిన ఎస్ఐ సత్యనారాయణ**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సందర్భముగా అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారిని సుమారు 25,000 మంది భక్తులు దర్శించుకున్నారని ఇఓ కొండలరావు తెలిపారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీకొండలమ్మ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు తాగు నీరు, వేసవి కాలము కావడము వలన చల్లని మజ్జిగ ఏర్పాటు చేసినారు., శానిటేషన్ ఏర్పాట్లు చేయటమైనది. ఈరోజు కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఆలయ మర్యాదలతో స్వాగతము పలుకగా, కామినేని శ్రీనివాస్ శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వారికి కార్యనిర్వహణాధికారి శ్రీ అమ్మవారి శేషవస్త్రములు అమ్మవారి చిత్రపటము అందజేసినారు. దేవస్థానము అర్చకులు వారికి ప్రసాదములు అందజేసినారు. ఈరోజు కమలాపురం గ్రామమునకు చెందిన తాడిశెట్టి రంగమన్నార్, భ్రమరాంభ దంపతులు శ్రీఅమ్మవారికి షుమారు 1 కేజీ 10 గ్రాముల షుమారు రూ.1 లక్ష, 10 వేల విలువ గల వెండి బిందెను అమ్మవారికి సమర్పించగా, దేవస్థానము కార్యనిర్వహణాధికారి వారిని సత్కరించినారు. శ్రీ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థానము కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.



## శ్రీ రేణుక మావురమ్మ అమ్మవారి సేవలో విక్కుర్తి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ శివారు కొత్తపేటలో కొలువు తీరిన భూపతి వారి ఇలవేల్పు శ్రీ రేణుక మావురమ్మ అమ్మవారిని పారిశ్రామికవేత్త, నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 22 తేదీ నుండి ప్రారంభమైన శ్రీ రేణుకా మావురమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు చివరి రోజైన ఆదివారం జాతర మహోత్సవాలలో విక్కుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మ వారిని విక్కుర్తి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు విక్కుర్తిని ఘనంగా సత్కరించారు. జాతర మహోత్సవ కార్యక్రమాలను విక్కుర్తి భక్తి శ్రద్ధలతో తిలకించారు.తెలుగువారి ఆచార సాంప్రదాయాలలో ఒకటైన గ్రామ జాతర మహోత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని, భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతల ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ,పులిగడ్డ చంద్ర,భూపతి నాంచారయ్య, రేపల్లె ముసలయ్య, రేపల్లె ఈశ్వరరావు,, బర్మా బుజ్జి, రేపల్లె ప్రతాప్, బర్మా శ్రీనివాసరావు, భూపతి సాంబశివ రావు, భూపతి రమణ, భూపతి రవీంద్ర, భూపతి బాబూరావు, భూపతి బాల అబ్బాయి లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 26వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 26వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమ స్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అ ర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రా లు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## తీర గ్రామాల ప్రజలకు తాగునీరు



**నాగాయలంక మేజర్ న్యూస్ :** తీర గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు సరఫరా చేశారు. ఆదివారం నాగాయలంక మండలం సంగమేశ్వరం, పాత ఉపకాలి గ్రామాల ప్రజలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా చేశారు. మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999